www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


అనుబంధ సంచిక

సోమవారం 22, జూలై 2024 పేజీలు : 4

- పెదవాగు ఘటన చాలా బాధాకరం
- ఇరిగేషన్ ఈఈ పై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల
- గుమ్మడవల్లి, కొత్తూరు, అనంతారం గ్రామాలలోని 70 కుటుంబాలకు చెందిన 250 మందికి పునరావాసం
- వరదల అనంతరం అంటు వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలి
- ప్రజల ఆరోగ్యం బాధ్యత ప్రభుత్వ వైద్యులదే
- జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగలేదు
- అశ్వారావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు గండి ప్రదేశాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి : తుమ్మల నాగేశ్వరరావు


## వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు

# ప్రభుత్వ సహాయం అందాలి



భద్రాద్రి జిల్లా /అశ్వారావుపేట/ అక్షరం న్యూస్

గుమ్మడవెల్లి గ్రామంలో వరదల వల్ల దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, అక్కడ ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి అశ్వరావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు గండి ప్రదేశాన్ని పరిశీలించారు. మండలంలో వరద తాకిడి వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయక చర్యలుచేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ముందు గా నీటి పారుదల శాఖ అధికారులను గండి పడటానికి గల కారణాలను, తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ ఈ ఈ ని ప్రాజెక్టుని ఎప్పుడూ తనిఖీ చేశారు అని ప్రశ్నించగా జూన్ నెలలో చేశామని సమాధానం ఇచ్చారు. జులైలో ఎందుకు నిర్వహించలేదని ఆగ్రహించారు. వరదను ముందుగా అంచనా వేసి గేట్లను తెరిచి ఉంటే నష్టం వాటిల్లేది కాదని , ప్రాజెక్టు గండి పడటానికి గల కారణాలను సమగ్ర విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ను కోరారు. అశ్వారావు పేట పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ వారందరూ ప్రతి గ్రామానికి వెళ్లి గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుని జిల్లా కలెక్టర్, మరియు ఎస్పీ కి తెలియజేయాలని, విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, వర్షాకాలం పూర్తి అయ్యేవరకు జిల్లా యంత్రాంగం అందరూ తమ తమ కార్య స్థానంలో ఉండి చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు.





## గురుపౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు

**శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి:** హైదరనగర్ డివిజన్ భాగ్యనగర్ కాలనీలోని శ్రీషిరిడీ సాయి బాబా ఆలయం నందు పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (ధనసరి అనసూయ) సీతక్క తో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, నల్ల సంజీవ రెడ్డి, బలింగ్ యాదగిరి గౌడ్, వీరేందర్ గౌడ్, సాయి బాబా హరిప్రసాద్, రామాంజ నేయ రెడ్డి, నందమూరి ప్రసాద్, రాజేష్, జీవి రెడ్డి, కృష్ణ వేణి, శ్రీదేవి, శిరీష సత్తూర్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్లార్ నిర్మాణాలలో అధికారుల దందా...?

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్షరం న్యూస్ :** అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై అందినకాడికి దండుకుంటూ అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అయినా పట్టించుకోవడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలమవుతున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు అధికారులు ఏవైనా చర్యలు తీసుకున్నా ప్రజా ప్రతినిధులు ఏదో ఓ రకంగా అడ్డు తగులుతున్నారు. కార్పోరేషన్‌లో అక్రమ నిర్మాణాలపై తీసుకోకపోవడంతో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్లో అక్రమ నిర్మాణాల జోరు రోజురోజుకు పెరిగిపోతుంది. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల అలసత్వం అక్రమార్కులకు వరంలా మారింది. మున్సిపాలిటీ పరిధిలో అక్రమాలకు టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారి నిర్లక్ష్యం అద్దంపడుతోంది. నిర్మాణ అనుమతులు జారీ చేసేముందు స్థల పరిశీలన చేయకపోవడంతో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. దీనికి తోడు రాజకీయ ఒత్తిళ్లతో అక్రమ నిర్మాణాలు, అతిక్రమణలపై దృష్టిసారించాలంటేనే కొన్ని చోట్ల బెంబేలెత్తుతున్నారు. దీంతో ఎలాంటి సెట్‌బ్యాక్‌లు లేకుండానే నిర్మాణాలు చేయడం, మాస్టర్‌ప్లాన్ నిబంధనల ఉల్లంఘనలు షరా మామూలు వ్యవహారంగా తయారయ్యాయి. ప్రధానంగా మున్సిపల్ కార్పొరేషన్ మిగతా2 లో..

- అంతా తానై సహకరిస్తున్న అధికారులు
- మాకు నచ్చితే నిర్మాణం.... మాకు నచ్చకుంటే ఇక అంతే...
- సెల్లార్ నిర్మాణాన్ని అడ్డుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం
- పూర్తి సహకారం అందిస్తున్నారంటూ ప్రజల మండిపాటు
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు

# వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ సహాయం అందాలి







(మొదటి పేజీ తరువాయి)

**విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన వేణు, మురళి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది...**

పాత్రికేయుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ పెదవాగు ఘటన చాలా బాధాకరమని, దీనివల్ల చాలా ఆస్తి నష్టం తో పాటు గ్రామాల్లో పేదలు చాలా ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొన్నారన్నారు. అదృష్టవశాత్తు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకుండా చూడగలిగామని, ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. వరద ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న రైతులు అందరిని ప్రభుత్వం అన్ని విధాలుగామంత్రి తెలిపారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ఘాతుకంతో మృతి చెందిన వేణు మురళి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. పెద్దవాగు ఉమ్మడి రాష్ట్రానికి



చెందినది కాబట్టి రెండు రాష్ట్రాలు నిధులు ఇవ్వాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి రాబోయే సీజన్లో ఇప్పుడు ఉన్న వరద కు తగ్గట్టుగా పటిష్టమైన డిజైన్ తో శాశ్వత ప్రతిపాదిక పైన ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని మూడు గేట్లు అదనంగా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సెలవులపై వెళ్లరాదని, అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సి ఈ ఏ.శ్రీనివాసరెడ్డి రెడ్డి, ఎస్పీ ఎస్ శ్రీనివాస రెడ్డి,కొత్తగూడెం ఆర్డీవో మధు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్పీ బికం సింగ్, అశ్వరావుపేట తాసిల్దార్,పాల్వంచ డీఎస్పీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చినుకుపడితే చిత్తడే..

**- దాత్రి కాలనీలో గోతులమయంగా మారిన రోడ్లు..**
**- సమస్యలు పరిష్కరించాలని బైటాయించిన కాలనీ వాసులు.**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ /జులై 21/ అక్షరం న్యూస్ :** చినుకుపడితే చిత్తడిగా మారుతున్న రోడ్ల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు 18వ డివిజన్‌లోని దాత్రి కాలనీతో పాటు బస్తీలు పూర్తిగా శిధిలావస్థకు చేరుకున్నాయి. దీంతో పలు కాలనీల వాసులు ఆదివారం రాత్రి భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. తమ కాలనీలకు వెళ్లే రహదారులకు పూర్తి పరిష్కారం చూపిస్తేనే తమ నిరసనను విరమింపజేస్తామని కాలనీల వాసులు ఖరాఖండిగా బైటాయించి తమ నిర్ణయ్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**చిత్తడిగా మారిన రోడ్లు...**

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్ల పరిస్థితి మరి అధ్వానంగా మారింది. ఎక్కడ గోతి ఉందో ఎక్కడ రోడ్డు ఉందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈ దారి గూండా ప్రయాణిస్తు అనేక మంది వాహనాదారులు, పాదాచారులు తరచు ప్రమాదాల బారినపడుతూ ఆసుపత్రుల చుట్టు తిరిగాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఈ విషయమై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసిన ఏ ఒక్కరు స్పందించడం లేదని వెల్లడిస్తున్నారు.

**నామమాత్రం పనులు...**



స్థానిక కార్పొరేటర్‌కు సమస్యను వివరిస్తే వారు స్పందించి తాత్కలిక పనులు నిర్వహిస్తున్నారన్నారు. కానీ చినుకు పడితే ఈ చేసిన పనులు అన్ని వృధా అవుతున్నాయన్నారు. తిరిగి గతంలో మాదిగానే సమస్య తయారవుతుందన్నారు. శాశ్వత పరిష్కారం చూపించాలని పలుమార్లు కోరిన ఉన్నతాధికారుల నుంచి స్పందన లేదని తాత్కలిక పనులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో నూతన రోడ్లను వేసి సమస్యను పరిష్కరించాలని దాత్రి కాలనీ వాసులు కోరుతున్నారు. లేనిపక్షంలో తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# రైతులను అన్ని విధాలుగా ఆదుకునే బాధ్యత ప్రభుత్వందే...





**- రైతు సదస్సులో వక్తలు**

**జ్యోతి నగర్ జులై 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** రైతులను అన్ని రకాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. గోదావరిఖని సింగరేణి ఆర్జీవన్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం జరిగిన రైతు సదస్సులో ప్రొఫెసర్ కాసిమ్, గాదే ఇన్నయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలు రైతులను అన్ని రకాలుగా దోపిడీ చేస్తున్నాయని అన్నారు. దళారి వ్యవస్థను రూపుమాపాలని కోరారు. రైతులకు ఉచితంగా ఎరువులు పురుగుమందులు సరఫరా చేయాలని మద్దతు ధర మరింత పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న ఆధ్వర్యంలో గోదావరిఖనిలో నిర్వహించిన రైతు సదస్సు కు సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఓ, యు ప్రొఫెసర్ కాసిం , ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు భారత్ బచావో వ్యవస్థాపకులు గాదే ఇన్నయ్య , పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ , మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తిరుపతయ్య గార్లు హాజరై రైతు సమస్యల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్ర్యమంలో దళిత లిబరేషన్ ఫ్రెండ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ , కవి రచయిత ఏలేశ్వరం వెంకటేశ్వర్లు , దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రాజా రత్నం , టీజేఏసీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వెంకట మల్లయ్య, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా బాధ్యులు గంగారెడ్డి , పౌర హక్కుల సంఘం నాయకులు మాదన కుమారస్వామి, శ్రీపతి గోపాల్ , ప్రజా ఫ్రంట్ నాయకులు గాండ్ల మల్లేశం, కొమురయ్య, విప్లవ రచయితల సంఘం నాయకులు బాలస్వామి రాజయ్య గారు, సామాజిక నాయకులు ఎరుకల రాజన్న ఏఐటీయూసీ మద్దెల దినేష్, రమేష్ సమతా సైనిక దళ్ నాయకులు చీదురు వసంతరావు చీమల ఆనంద్, ఛందనగిరి శివ ప్రసాద్, దూట రాజు, రైతులు, కార్మికులు, కర్షకులు తదితరులు పాల్గొన్నారు .

## సెల్లార్ నిర్మాణాలలో అధికారుల దందా...?

(మొదటి పేజీ తరువాయి)



పరిధిలోని ప్యాబల్ సిటీలో ఎక్సైజ్ అకాడమీ వెళ్లే ప్రధాన రహదారిపై భారీ సెల్లార్ తో అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తున్నారు. సెల్లార్లతో భారీ నిర్మాణాలు చేస్తుంటే వారికి అధికారులు సహకరిస్తున్నారు. అసలే వర్షాకాలం పైగా సెల్లార్ లతో నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ నిర్మాణాల వెనుక ప్రజా ప్రతినిధులు, అధికారులు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అక్రమ నిర్మాణాలు చేపట్టే వారికి వరంలా మారింది. దీంతో స్థానికంగా నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ఒక వేళ అక్రమ నిర్మాణాలను గుర్తించినా వాటిని కూల్చివేయకుండా కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. నిర్మాణాలు జరిపినా పట్టించుకోకపోవడం వెనక ఆంతర్యం ఏంటి అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సామాన్యులకు ఓ న్యాయం బిల్డర్లకు ఓ న్యాయమా అని అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కార్పోరేషన్‌లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

**ముడుపుల కోసం...**

కార్పోరేషన్‌లో కొనసాగతున్న అక్రమ నిర్మాణాలకు సహకరించడం కేవలం ముడుపుల కోసమంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో బహుళ అంతస్తు నిర్మాణానికి లక్షల్లో ముడుపులు అందుతున్నాయి. ఇంకె ముంది కార్పోరేషన్‌లో అధికారులు అక్రమ నిర్మాణాలకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. నిర్మాణం మొదలైనప్పటి నుంచి పూర్తి చేసుకొని గృహ ప్రవేశం అయ్యే వరకు అండదండగా ఉంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల కాసుల కక్కుర్తి స్థానికంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించేలా ఉన్నాయని స్థానికులు తెలుపుతున్నారు.

## ఉత్కంఠ భరితంగా గాండ్ల తిలకుల జిల్లా సంక్షేమ సంఘం ఎన్నికలు..

**- సంగెం వెంకటరాజం ప్యానెల్ ఘనవిజయం**
**- జిల్లా అధ్యక్షులుగా వెంకటరాజం**
**- ప్రధాన కార్యదర్శిగా చంద సతీష్ ఎన్నిక**



**పెద్దపల్లి ప్రతినిధి జులై 22 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో గాండ్ల తిలకుల జిల్లా సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. వర్షం పడుతున్న లెక్కచేయకుండా గాండ్ల తిలకుల కుల సంఘం సభ్యులు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సంఘం జిల్లా ఎన్నికలలో సంగెం వెంకటరాజం, లెక్కల నగేష్ ప్యానెల్ పోటీ పడగా హెూరాహెూరీగా సాగిన ఎన్నికలలో వెంకట్రాజం ప్యానల్ ఘనవిజయం సాధించింది. ఈ ఎన్నికలలో 638 మంది కుల సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకోగా, వెంకట్రాజన్ ప్యానల్ కు 372 లెక్కల నగేష్ ప్యానెల్ కు 250 ఓట్లు నమోదు అయ్యాయి. మరో ఆరు ఓట్లు చెల్లకుండా పోయాయి. 112 ఓట్లతో వెంకటరాజం ప్యానెల్ విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రధాన కార్యదర్శిగా చంద సతీష్, ఉపాధ్యక్షులుగా ఎర్రంశెట్టి సత్యనారాయణ, కోశాధికారిగా జక్కం మధుబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెల్ది రాజమల్లు, సహాయ కార్యదర్శిగా రామభక్తుల మహేందర్, కార్యవర్గ సభ్యులుగా రామ భక్తుల మల్లేశం ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని కుల సంఘం సభ్యులు ఘనంగా శాలువాతో పూలమాలలు వేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రాజం, సంద సతీష్ మాట్లాడుతూ కుల సంఘం అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. కుల సంఘం సభ్యుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఎవరు ఈ ఆపద వచ్చిన తమను సంప్రదించాలని కోరారు. ఎన్నికల నిర్వహణ అధికారులుగా జక్కం సత్యనారాయణ జక్కం రమేష్ జక్కం మారుతి పిల్లలమర్రి సత్తయ్య రాజేంద్ర రమేష్ వ్యవహరించారు.

## అతి భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వర్షాలతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉంది రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్: కొత్వాల**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జులై.21/అక్షరం న్యూస్:** రాష్ట్రంలో గత వారం రోజులగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా వుండాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మరో మూడు, నాలుగు రోజులు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖా హెచ్చరికల నేపథ్యంలో బలహీనంగా వున్న చెరువులు, వాగులు, వంతెనలు, కుంటలు తెగే ప్రమాదం ఉందని, ఆ ప్రాంతాలకు వెళ్ళే పరిస్థితుల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలన్నారు. వర్షాలతో రహదారుల గుంటల్లో నీరు నిండి, వాహనదారులకు కనిపించకపోవడంతో ప్రమాదాలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున అధికారులు పరిసరాలను పరిశుభ్రంగా వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలనీ, వైద్య అధికారులు చికిత్సకు అవసరం అయ్యే మందులు అందుబాటులో వుంచాలని కోరారు.

## సెల్ఫీల కోసం వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దు

**- భారీ వర్షాల కారణంగా అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు**
**- గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.21/ అక్షరం న్యూస్:** జిల్లాలో భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, నదుల వద్ద ప్రవాహం అధికంగా ఉందని సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. జలాశయాలు,చెరువులు,వాగుల వద్ద చేపలు పట్టడానికి ఎవరు వెళ్ళకూడదని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నించి ప్రమాదాల బారిన పడవద్దు అని సూచించారు. సరదాల కోసం పిల్లలు,యువకులు ఫోటోల కోసం,ఈత కొట్టడానికి వెళ్ళకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విపత్కర సమయాల్లో డయల్ 100కు ఫోన్ చేసి తక్షణమే పోలీసువారి సహాయం పొందాలని తెలియజేసారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుందని,లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసు వారు చేపట్టే చర్యలకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 21 అక్షరం న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, జిల్లాలో ఉన్న పొంగుతున్న వాగులు , నిండి ఉన్న చెరువు వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లిభారీ వర్షాల కారణంగా ప్రాణనష్టం జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కూలిపోయే ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, లిఅత్యవసర పరిస్థితులలో కంట్రోల్ రూమ్ నెంబర్ 18005995459, ం91 80084 69511 ల ను సంప్రదించాలనిలి కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సమస్యల నిలయంగా సంక్షేమ హాస్టళ్లు

**- పూర్తిస్థాయి సంక్షేమ అధికారులను నియమించాలి....**
**- విద్యా సంవత్సరం పున ప్రారంభమైన సమస్యల పరిష్కారం ఇంకెప్పుడు..?**
**- గత పాలకుల నిర్లక్ష్యంతో విద్యారంగం తీవ్రంగా నష్టపోయింది : ఫహీమ్ దాదా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.21/ అక్షరం న్యూస్ :** సమస్యల నిలయాలుగా సంక్షేమ హాస్టల్లు కొట్టుమిట్టాడుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.ఫహీమ్ దాదా పేర్కొన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయి వార్డెన్లు లేక సంక్షేమ హాస్టల్లో సమస్యలతో విలయతాండవం చేస్తున్నాయని, సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో విద్యారంగం తీవ్రంగా నష్టపోయిందని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా సమస్యలు ఉన్నాయని, నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనబడుతుందని, తక్షణమే జిల్లా కలెక్టర్ మరియు ఐటిడీఏ పిఓ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో నీరు చేరుకుని అస్తవ్యస్తంగా మారాయని, తక్షణమే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. హాస్టల్లలో చదువుకునే విద్యార్థులు పేద గిరిజన విద్యార్థులని, సరైన సౌకర్యాలు లేక, వార్డెన్లు అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్య%శీ% పాలు అవుతున్నారని, వెంటనే జిల్లా సంక్షేమ ఉన్నత అధికారులు స్పందించి హాస్టల్స్ లలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చూపాలని డిమాండ్ చేసారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటలు ఆడితే ఊరుకునేదే లేదని, సంక్షేమ హాస్టల్లలో సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐ.ఎస్.ఎఫ్ జిల్లా నాయకులు మజ్జిగ రణధీర్, చందు, జనార్దన్, నాగరాజు, విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన్‌నగర్‌లో వన మహోత్సవం




**- పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి జూలై 21 అక్షరం ప్రతినిధి:** ప్రతి ఒక్కరూ మూడు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల సుదర్శన్ నగర్ కాలనీలోని రోడ్డు నెం. 6 ఏ లో వన మహోత్సవం ను పురస్కరించుకొని కమ్యూనిటీ ఆఫీస్ ప్రాంగాణంలో మొక్కలను నాటిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం సుదర్శన్ నగర్ కాలనీ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన కమ్యూనిటీ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పచ్చని ప్రగతికి మెట్లు ప్రతిఒక్కరూ ఇంటికో చెట్టు నాటలని సూచించారు. చెట్లు నాటడం వలన కాలుష్యం నివారించవచ్చు అని తెలిపారు. కాలనీ వాసులు పలు సమస్యలను వివరించగా సంబంధిత అధికారులకు ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ఉపేందర్, ప్రెసిడెంట్ కృష్ణ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటయ్య, సుదర్శన్ నగర్ బస్తీ యూత్ ప్రెసిడెంట్ రమేష్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ట్రెజరర్ సుధాకర్, జాయింట్ ట్రెజరర్ కోటేశ్వరరావు, శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ విష్ణు, జగదీశ్, రాజేంద్ర చారీ, యోగేష్, సుబ్రహ్మణ్యం, నిర్మల్ కుమార్, యోగానంద, శ్రీధర్ రెడ్డి, అరుణ్, అర్బన్ ఫారెస్ట్ సూపెర్వైసర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




# గచ్చిబౌలి డివిజన్‌లో "గురు పౌర్ణమి" పూజలు

**- గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి జూలై 21 అక్షరం ప్రతినిధి :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సాయి ఐశ్వర్య కాలనీ, టెలికాంనగర్ లో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక అర్చనలు నిర్వహించి స్వామి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ మనిషి ప్రవర్తన, నడవడిక మంచిగా ఉండాలంటే మంచి గురువు సాంగిత్యం ఉండాలన్నారు. మన మంచి కోరి సన్మార్గాన్ని చూపే ప్రతి వ్యక్తి గురువుతో సమానమన్నారు. ఈ కార్యక్రమం లో సాయిబాబా ఆలయ చైర్మన్ నర్సింహా మూర్తి, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి రవీందర్ రెడ్డి ,సాయిబాబా ఆలయ ఆలయ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి,అశోక్ రాజు,రమణి, భాగ్య లక్ష్మి,విశాలాక్షి, భిక్షల రావు, అశోక్ రాజు, వేణు, గోవింద రావు, ఆలయ పూజారులు బిపిన్ తివారీ, సదానంద గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి,శేఖర్, సుధాకర్ ,అరుణ్, ప్రకాశ్, విశ్వనాథ్,విష్ణు, మహేష్,స్థానిక నేతలు,దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు,సాయి ఐశ్వర్య కాలనీ వాసులు, టెలికాం నగర్ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా)జూలై 21, అక్షరం న్యూస్:**

శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు ఆదివారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వ హించారు. బోనాల ఉత్స వాల్లో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. తల్లి బోనాలను పురస్కరించుకొని మహిళలు భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకొని వీధి వీధిన డప్పు చప్పులతో బైండ్లవారి విన్యాసాలతో,శివ సత్తుల పూనకాలతో ఊరేగిం పుగా ఎల్లమ్మ ఆలయం వరకు తరలి వెళ్లారు.అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, గడ్డం అంజయ్య గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మంద మల్లయ్య గౌడ్,అంతటి లచ్చయ్య గౌడ్, పొన్నం



తిరుపతి గౌడ్, పోడేటి వెంకటేష్ గౌడ్, సంతోష్ గౌడ్, కొయ్యడ ఎల్లయ్య గౌడ్,మంద మధుకర్ గౌడ్,ఆనపురం శ్రీనివాస్ గౌడ్,కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,బత్తిని కృష్ణ గౌడ్,మంద నాగార్జున గౌడ్, మంద శివ గౌడ్,అంతటి చిరంజీవి, బైరగోని ప్రభాకర్ గౌడ్ తో పాటు అధిక సంఖ్యలో గౌడ సంఘ నాయ కులు,యువకులు మహిళలు, తది తరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున ఖర్గే అనుభవం, జ్ఞానం పార్టీ కార్యకర్తలకు మూలం

**- ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు...**

**మహబూబాబాద్ /గార్ల /జులై 21/అక్షరం న్యూస్:** అఖిలభారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున కర్గే జన్మదిన వేడుకలు గార్ల మండల కేంద్రంలో తుఫాను సైతం లెక్కచేయకుండా,జోరు వానలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలలో మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వహణ కమిటీ అధ్యక్షులు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్,జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం లు కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి కృష్ణ గౌడ్, శంషాద్ బేగం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాల తరబడి సేవ చేస్తూ, పార్టీలో అవకాశాల కోసం, అధికారం కోసం



కాకుండా పార్టీ కోసం,ముందుకు వెళుతున్న పేదల పెన్నిధి మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు మహిళలు,రైతు కూలీల మధ్య జరుపుకోవడం చాలా గర్వంగా ఉందని వారన్నారు.

మల్లికార్జున ఖర్గే అనుభవము, మరియు జ్ఞానం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మూలమని అన్నారు.ఈ వేడుకలలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం. వెంకట్ లాల్,జరుపుల పృథ్వీరాజ్ నాయక్, భుక్య సుమన్, గూగులోత్ రవి, లక్ష్మి , భూలి, రజనీ, కమల, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాదిగలను అణిచివేస్తున్న రేవంత్ రెడ్డి..

**- మాజీ మంత్రి మోత్కుపల్లి.**
**- రాజకీయ నాయకుల కుట్రలకు మాదిగలు బలికావద్దు.**
**- ఓయు ప్రొఫెసర్ కాసిం.**



**పెద్దపల్లి ప్రతినిధి జులై 22 అక్షరం న్యూస్:** మాదిగలను సీఎం రేవంత్ రెడ్డి అణిచివేస్తున్నారని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఆరోపించారు. మాదిగ శక్తి ఆద్వర్యంలో పెద్దపల్లి పార్లమెంటు పరిధి సమావేశాన్ని ఆదివారం పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. మాదిగ శక్తి సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసిం, హై కోర్టు అడ్వకేట్ ఎస్. శరత్ కుమార్, తెలంగాణ ఉద్యమ కారులు, సీనియర్ పాత్రికేయులు తెలంగాణ విఠల్ హాజరై మాట్లాడారు. మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఒక్క మాదిగలనే కాకుండా బీసీలకు అందవలసిన రాజకీయ వాటాను దక్కకుండా చేస్తున్నాడని విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ మాదిగలను విస్మరించాడని యావత్తు మాదిగలందరు కాంగ్రెస్ పార్టీకి ఓట్లేస్తే ముఖ్య మంత్రి అయినంక 80 లక్షల జనాభా కలిగిన మాదిగ జాతిని రాజకీయంగా రేవంత్ రెడ్డి బొంద పెట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో మూడు ఎస్సీ రిజర్వడ్ స్థానాల్లో ఒక్క స్థానాన్ని కూడా మాదిగలకు ఇవ్వలేదని, కేవలం వారి కులపోల్లకే అత్యధిక శాతం టికెట్లను ఇచ్చి బిసిలకు అన్యాయం చేశారని అన్నారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో మాదిగలకు అన్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందని, దీన్ని యావత్తు మాదిగలు మరచిపోరని మాదిగ శక్తి ద్వారా తెలంగాణ మాదిగలందరిని ఏకం చేస్తున్నామని, బాధ్యత సురేందర్ సన్నీదేనని నరసింహులు అన్నారు. ప్రొఫెసర్ కాసిం మాట్లాడుతూ పెద్దపల్లిలో రెండు పోటీ సదస్సులు పెట్టడం వెనుక ఎవరి హస్తం ఉన్నదో మాదిగలు గ్రహించాలని, కలసి ఉండే మాదిగలను విడదీయడానికి రాజకీయ నాయకులు కుట్రలు చేస్తారని ఆ కుట్రలకు మాదిగలు బలి కావద్దని అన్నారు. ఇంకా ఎన్ని మీటింగులు పెట్టినా సరే పెద్దపల్లి మాదిగలందరినే కాకుండా రెండు రాష్ట్రాల మాదిగలను ఏకం చేయవలసిన బాధ్యత సురేందర్ మాదిగదన్నారు. విఠల్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాదిగలకు రాజకీయంగా జరుగుతున్న అన్యాయా లపై గొంతెత్తవలసిన అవసరం ఉన్నదని అన్నారు. కేసీఆర్ మోసం చేసిండనే మాదిగలందరు కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ లను అన్యాయం చేశాడని, మొన్న జరిగిన పార్లమెం టు ఎన్నికల్లో మాదిగ జాతికి ఒక్క టిక్కెట్టు ఇవ్వ కుండా ఒక్క మాదిగను కూడా పార్లమెంటుకు పోకుండా చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందని ఆరోపించారు. మేమెప్పుడూ మాదిగల పక్షాన నిలబడతామని కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి తప్పకుండా పడుతుందని అన్నారు. హై కోర్టు అడ్వకేట్ శరత్ కుమార్ మాట్లాడుతూ(పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో మాదిగలకు న్యాయంగా దక్కవలసిన రాజకీయ రిజర్వేషన్లను వెంకటస్వామి కుటుంబమే తన్నుకు పోతొందని, దీనికి రేవంత్ రెడ్డి సహకరించారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాదిగ శక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పినపాటీ రజిని, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి రవి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, నియోజక వర్గ అద్యక్షులు తాళ్ళపెల్లి అంజయ్య, నాయకులు కొమ్ము ప్రవీణ్ బాబు, మడిపెల్లి మొగిలి, బోటుకు రమేష్ బాబు, అక్క పాక తిరుపతి, డాక్టర్ శరత్ బాబు, విఎ ేక్ పటేల్, తాళ్ళ పెల్లి రమేష్, బానోత్ సంజీవ్ నాయ క్, మీసాల సాయిలు, దీపక్, పాల్గొన్నారు.

## హరీష్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి జూలై 21 అక్షరం ప్రతినిధి:** శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరి శెట్టి సాయిబాబా గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం తెల్లాపూర్ సాయిబాబా ఆలయం సందర్శించారు, ఆలయ వ్యవస్థాపకులు వాలా హరీష్ రావు కార్పొరేటర్ సాయిబాబాను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా హరీష్ రావుకు మాజీ కార్పొరేటర్ సాయిబాబా జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షులు బాబు మోహన్ మల్లేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి బాత్రూం పై నేలకొరిగిన చెట్టు

**-తప్పిన ప్రమాదం**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 21 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో భారీ వర్షానికి గాలికి చెట్టు బాత్రూం పై పడటంతో గోడలు పూర్తిగా కూలిపోయాయి. గ్రామంలోని సుందిళ్ల లక్ష్మికి చెందిన బాత్రూం పై భారీ చెట్టు పడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. కొద్దిసేపు ముందే అందులో ఇంటివారు వెళ్లి రావడం జరిగింది. వారు ఇంట్లోకి వచ్చిన కొద్దిసేపట్లోనే చెట్టు బాత్రూం పై పడటంతో గోడ పూర్తిగా ధ్వస్సం అయ్యిం ది. క్షణాల్లోనే ప్రాణ నష్టం జరిగేది. ఎటువంటి ప్రాణనాష్టం జరగకపో వడంతో ఇంటి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. కూలిన గోడలను తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు పరిశీలించారు. అలాగే భారీ వర్షాల వల్ల జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ స్తంభాలను గాని ముట్ట కూడదని అన్నారు. పాత గోడల ఇండ్లలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జూలై 21, అక్షరం న్యూస్:** గురుపూర్ణిమను పురస్కరించుకొని పట్టణం లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పూర్వం నుండి గురువులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందనీ. గురువు అంటే అజ్ఞానం అనే చీకటి పొరలను పారదోలి జ్ఞానమనే వెలుతురును అందించే ఒక గొప్ప శక్తి అని వివరించారు, పూర్వకాలంలో వేదాలను ఏకం చేసి పంచమ వేదంగా మహాభారతాన్ని వినాయకుడి సాయంతో గ్రంథస్థం చేసి ప్రపంచ మానవాళికి దిశా నిర్దేశం చేసిన వ్యాస మహర్షికి కృతజ్ఞతగా ప్రతిఏటా జూలై 21న ఆషాడ మాస శుద్ధ పంచమిని గురు పూర్ణిమ లేదా వ్యాస పూర్ణిమగా జరుపుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, కోశాధికారి పూసాల సాంబమూర్తి సభ్యులు చకిలం వెంకటేశ్వర్లు, నాగమల్ల ప్రశాంత్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు కొమ్ము కుమార్, మహమ్మద్ ఆరిఫ్, పురం సునీత, వినయ్ సాయిబాబా ఆలయ పురోహితులు సంజయ్, పాఠశాల డైరెక్టర్ మాటేటి క్రిష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.